# ఉత్సవ రాత్రి

వేలూరి సహజానందం



అపస్వరంతో పాడుతున్న మదగజేంద్రం లాగా ఘీంకరిస్తోంది రైలుఇంజన్. కొత్త సినిమా ఆరంభమయ్యాక వచ్చినవాళ్ళ లాగా ప్రయాణీకులు ఒకరి కాళ్ళ కొకరు బందాలు పడుతున్నారు. పోర్టరు నామీద చిరాకు పడుతున్నాడు. ఏ పెట్టెలోనూ అడుగుపెట్టక, వాడిని అటూ ఇటూ తిప్పుతుంటేని. కొంచెం హస్తలాఘవంతోనో, వినయవిధేయతలతోనో ఏదో ఒక పెట్టెలో ఎక్కవచ్చును. కాని ఒక్క పెట్టయినా నచ్చలేగదా. అందులోనూ నేను కిటికీదగ్గరే కూర్చోవాలి. రైలుపెట్టెలో కూర్చొన్న ప్రయాణీకులకేసి ఇంకా ఎక్కని ప్రయాణీకులు చూస్తే, కందిరీగల తుట్టెను కదిలిస్తున్నట్టుగావుండి, కంపరం పుట్టుతుంది. వెనక వచ్చినవాడంటే ఎందుకో అంత అలుసు. అందరూ ప్రయాణీకులే. పైగా అందరూ అదే రైలులో వెళ్ళాలి. అందరూ ఒకే వూరికి వెళ్ళరు. ఎవడి గమ్యస్థానం వాడిదే. కాని అందరిని వారివారి గమ్యస్థానాలకు చేర్చే రైలుమాత్రం ఒక్కటే. ప్రతివాడూ రైలెక్కి దిగేవాడే. ఎవడూ తన వెంట నిరలా రైలును తీసుకొనివెళ్లడు. అయినా కూడా ప్రతివాడూ రైలు తనదే అయినట్టుగా ఛాతీ విరుచుకొని కూర్చుంటాడు! ఇంతకీ నేనే ముందెక్కి కూర్చొనివుంటే ఎలా వుండేదో మరి! ఉత్సవపు పందిరిలా వుంది ప్లాట్ ఫారం.

బిక్కుబిక్కుమంటూ నే చూశాను. వెనక నుంచి పోర్టర్ ప్రోత్సాహపరుస్తున్నాడు. ఫరవాలేదు, మూడువందల మైళ్ళ పెట్టె అయితేయేం, ఎక్కండిఅని అంటున్నాడు. నా అంగీకారంతో అవసరం లేకుండా నే పక్కచుట్ట పెట్టెలో పడేశాడు. ఏదైనా టికిదగ్గర కూర్చోవాలన్న నా కోరిక వాడికి కసలు నచ్చితేగా! అసలు చోటు అనేదే లేకుండావుంటే, కిటికీదగ్గర జాగా ఎలా లభిస్తుందంటాడు. ఎక్కడ చోటు లభిస్తే, అక్కడే కూర్చోమంటాడు. లేదా నిలబడమంటాడు. ఇలా అదే పనిగా వెతికితే వున్న చోటుకూడా పుట్టి కొరుకుతుందంటాడు.

"ఏం పాపం! అప్పుడే వచ్చారు?" లోపలనుంచి ఉరిమాడు ఒకాయన.

కనికరించమన్నట్టుగా ఆయనకేసి చూశాను.

ఊహూ!

"రైలు కదులుతున్నప్పుడే రాక పోయారా?

"మేమంతా తెలివితక్కువవాళ్ళం. మహా మీరు మాత్రమే..."

"నేనా తెలివిగలవాడిని...కాదు...... కాదు" అని ఒప్పుకున్నాను.

"అబ్బ...ఏం తెలివితేటలండీ" అంటూ, పోర్టర్ తలుపుదగ్గర పక్కచుట్ట సర్దటం చూసి, "ఇదిగో, ఏయ్‌కూలీ, ఇది మూడు వందల మైళ్ళ పెట్టె" అని హుంకరించాడు హుందాగావున్న మరొక ప్రయాణ మిత్రుడు.

పోర్టర్ జవాబుచెప్పక నాకేసి చూసి, నీ కర్మ నీదే అన్నట్టుచూసి వెళ్లిపోయాడు.

మెల్లిగా తలుపు తోశాను. ఎవరికేసి చూడటానికీ ధైర్యంగాలేదు. పెట్టెలో ఎక్కడైనా "శూన్యం" వుందేమోనని ఒరగా చూడటం మొదలుపెట్టాను. గార్డు

ఈల వేశాడు. మరోక్క ఆయన తను
లొక్కున్నాడు.

"ఎగండి...పక్క పెట్టెలో ఎక్కండి"

"........."

"మిమ్మల్నేనండి...ఇది దూరప్రయాణీకుల పెట్టె...మీరంతా ఎక్కేస్తే ఎట్లా ఇంకలో?"

"నేను ఒక్కణ్ణేగా."

"మీరు ముందు అరడజను మంది ఎక్కారు...ఇంతకీ మీరెక్కడ దిగుతారు?"

"బెజవాడ" అన్నాను ఆ క్షణంలో విజవాడ అనే నోరు తిరుగక.

ఒక యువ ప్రయాణీకుడందుకున్నాడు.

"నగుపుకున్న వాళ్ళుకూడా ఇలా చేస్తే ఎలా చెప్పండి మీరేమో బెజవాడలో దిగుతున్నారు. ఆడేమో మరి మూడువందల మైళ్లు లేదు గదా...అయినా ఈ పెట్టెలో ఎక్కేశారు...మళ్లీ దిగుపోవచ్చును."

"దిగవున్నవాడికి కాదండి...పోర్టర్ ఎక్కిస్తున్నాడు.. ఎక్కాను"

కుంభీకర్ణుడు కదిలాడు. సినిమా హాళ్లు లేకున్నా టిక్కెట్లు దొరకనివాళ్ళు ఎలా క్షణం సేపు నిలబడిపోయివుంటారో. అలాగే నిలబడిపోయారు బంధుమిత్రులను సాగనంపటానికి వచ్చినవాళ్లు ఆ క్షణం అత్యంత సన్నిహితంగా వుంటున్నవాళ్ళు ఒకరినొకరు తొక్కలికంగా వీడ్కోలు చెప్పుకుంటారు. కొందరు ముఖాలను గుర్తిస్తూ చూసుకుంటారు. వేరు వేరు లోకాలకు ఎవరికి వారు తరలి వెళ్ళిపోతున్నట్టు మాట్లాడుకుంటారు. నిజానికెంతో వినిగాలిగానే వుంటుంది. బహుశః కలిసివుంటున్నప్పటికన్న, విడిపోతున్నప్పుడే. తాత్కాలికంగానైనా విడిపడిపోతున్నప్పుడే ఒకరిమీద ఒకరికి ప్రేమ కలుగుతుందేమో, అని పరిచయం అవస్థ అశ్రద్ధకాలు! స్త్రీలు ఇల్లా సా..!

రైలు కదిలి వెళ్ళిపోయే ఆ క్షణంలో ఏదో వుంది. ఏదో వెలితి. ఏదో అసంతృప్తి. రైలులో వెళ్ళేవాళ్లు వెలుపలికి వస్తున్నట్టు. మిగిలిపోయేవాళ్లు చీకట్లో చిక్కుకుపోతున్నట్టు.

ఏమైనా...వస్తున్నవాడినే నేను... రైలులోనే వస్తున్నాను ...మిగబడిపోయే వాళ్ళలో ఒకడిని కాను. నాతో రాలేక, నాతోరా, వెనకబడి చీకట్లో చిక్కుకుపోయేవారెవరూ లేరు. నన్ను సాగనంపటానికి ఎవరూ రారు. రాలేరు. అయినా నాతోటి ప్రయాణీకులలాగా నేనూ చేయి వూపాను. చిరునవ్వు నవ్వాను. ఈ పికిలికిపిట్టకూడా ఏదో కొమ్మపై వాలపోతుందా!

రైలు కదల్పకుండానే నలభై మైళ్ళ వేగంతో దూసుకుపోతున్నాం. అయినా రైలు మందకొడిగా వస్తున్నట్టే వుంది అర

వయిమైళ్ళ వేగంవుంటే? వందమైళ్ళ వేగం వుంటే? ఉహు...అది చాలదు. చెప్పు చెయ్యకుండా ఉనకుండా రైలు రంయ్‌మని పోతూ వుంటుంది బహుశా అలాగే ఎవడికి వాడు తన చూపుసు. తన స్పృహుకు తాను అనకుండా వుండేటంత వేగంతో రైలువెళ్ళ గలిగితే. అప్పుడైనా వేగం నచ్చుతుందేమో. నిజానికి వేగమంతా మనో వేగమేమో! నా నుంచి నన్ను లాక్కుపోయే వేగంలో ఎలా వుంటుందో నా మనస్సు? ఏమైతేం అంత వేగంలోనూ ఇంకా నిలబడేవున్నాను

పెట్టెలో నా చూపును అందుకున్న కన్ను ఒక్కటీ లేదు. పటుబడ్డ సింగరేని చూసినట్టు చూస్తున్నారు అంతా. కిటికీదగ్గర జాగా ఏమీలేదు తలుపువద్ద ప్రయాణీకుల సరాస్తులు కుటగా సాగుబడివున్నయ్.

> పిచ్చాసుపత్రిలో చురుకు
> పాలు ఎక్కువైన ఒక ఆసామి
> ఒక పెద్ద మేకును తలుపైపు
> గోడకా న్ని కొడుతున్నాడు.
> అసిస్టెంటు చాలా సేపు
> చూశాడు.
> "పిచ్చివాడా అందికే మన్ని
> పిచ్చివాళ్లన్నారు. చూడు.
> ఈ మేకు మొన ఇటు సేపు వుంది.
> ఇది ఈ గోడకక్కాదు. దీనిఎదురు
> గోడకి" అన్నాడు.

నా 'శూన్య-అన్వేషణ'లో తటస్థపడ పాలబుగ్గల పడతి ఒకామె కన్పించింది. ఆవి బెంగాలీ బుగ్గలు, మీనలోచని. ఇంకా అయిదారుగురు బెంగాలీ మహిళలు. మహిషాసుర్లాంటి మగవాళ్ళు ఓ పదుగురు వున్నారు. పాపం ఆ మగవాళ్ళు నాకలా కన్పించారు. అంతే. తోటిమగవాడికదా ఇంతదరకూ నాకు రాక్షసుడుగా కురూపిగా తప్ప మరోవిధంగా కన్పించలేదు. అయితే వాళ్ళు రెండు పెద్ద బెంచీలను పూరిగా ఆక్రమించేశారు. సర్వాంగాసనాలను వేసి. గుర్రాసుల్లా చూస్తున్నారు. పోటుకేం! అక్కడ ఖాళీ వుంది. కాని నాకు నిలువు శిక్ష తప్పదు. ఎక్కడైనా కొంచమ్మ గాని. రైలులో మాత్రం ఆడవాళ్ళు కొందని టికెట్ కలెక్టరు కూడా అంటూ వుంటారు. అందులోనూ ఆ త్రిరాదివారా! ఆ బెంచీమీద వారు పరచిన రంగుగళ్ళ దుప్పట్లు నాకోసమా?

ఆ మహిషాసురులు మాట్లాడేటట్లు లేరు. వాళ్ళ మాటల్లో మన్య మన్య మహోబలిపురం అనే మాటమాత్రం వినబడుతోంది. టూరిస్టులని వాళ్ళనుకొని. పాంగానూ కూడా, కెబ్బలలమిలి తెలిగ్గా రెండు మూడు బళ్ళ సామాను వుంది. ప్రయాణం ఎంత ప్రయాసగా వుంటే నేం! అలాంటి సుందరి కంటి ముందు వుంటే చాలు, ఎన్ని కావ్యాలల విస్మరానులోంచైనా లేచి భ్రమిస్తూ తిరుగుతూ వుండొచ్చు.

నా ఎదురుగా వున్న ఆయన మళ్ళీ ఉమ్మాడు.

"వాళ్లు అన్నం వెళ్ళాలి. దక్షిణాది అంతా తిరిగి వస్తున్నారు.

"కొంచెం పడుం వాల్చాలంటూ రా! అక్కర్లేదంటారా?"

"అక్కర్లేదని నేను గుర్తంటానండి!"

"మరి ఎందుకు అలాగే అటు చూస్తారు?"

"ఆ అమ్మాయి బావుంది" అని అనేశాను.

"ఆ!" అంటూ ఆయన నోరు అలాగే తెరచుకుపోయివుంది పాపం గొంతు పెగల లేదు ఆయన మనోరథానికి నేను సారథి నయ్యానని ఆయన సంతాపం ఆయన లోలోపల తయారుచేసుకుంటున్న గాలి పటాన్ని కొస్తా నేను ఆకాశంలోకి వదలానయ్యే.

తలుపుదగ్గరగా ముందున్న వాళ్ళ నీరు కావిబట్టల్ని గమనించి. చూపులలోనూ, వినివినబడని బీద అరపులతోనూ వాళ్ళను పక్కకు తప్పుకో నెట్టివేశాను. నా అభిమానమైన కిటికీ ఏది ఎలాగూ నాకిక దొరకదు. ఇక తలుపు కిటికీవద్దనైనా కూర్చొనడం చేస్తే అదే పదివేలు. నా కిటికీ అభిలాష పోరు కించుమించు ఆగకపోయ్నే తెప్పించింది. నా పక్కనుంచే నాను చూరాన వంగా వేసుకోబోతుంటే ఒకాయన గొంతు చించుకుంటున్నాడు తన పెట్టె అంత గట్టిది కాదని. ఎలాగైతేం ఆ సామాను పన్నెంటి మన్య శేషశాయిలా కొంచెం కాళ్ళు బార జాపబోయాన. కాని నా ఆక్రమణకు రెండు మూడు భోషాణాల్లాంటి ట్రంకు పెట్టెలు అడ్డుపడినయ్. అలాగే అదే విచిత్రాసనంలో వున్నాను.

అయితేనేం నన్ను అలా చూడగానే తెలుసుకునటయింది కొందరికి. పహారీ జీవనంతో పోరాటాడుతున్న ప్రయాణీకులందరూ వాలుకలు కోరుకున్నారు. చివరకు వచ్చి నిటారుగా నిలబడ్డ పిదప ఎలాగో తలుపు కిటికీదగ్గర సింహాసనం వేశాదే! కచితంగా ఈ గుమ్మమే కిటికీ కన్నకూడా నాదెం.

కొంత కిరీటాన్ని స్వాధీనంలోకి తెచ్చుకొని, కిటికీలోంచి చూశాను. దారి తప్పిన తారాశశాంకులను నాకళ్ళు అన్వేషిస్తున్నయ్. రైలు రంయ్ మంటూ వెళ్ళిపోతోంది. అదే మరి గమనంలో వున్న

## వధువుకావలెను

కేంద్ర ప్రభుత్వంలో పనిచేయు, నెలకు రూ॥ 200/- తెచ్చుకొనే వైశ్యయువకునికి 18 20 సం॥ లోపు అందమైన, చదువుకొన్న వైశ్య వధువు కావలెను. వివరాలతో వ్రాయండి No.83-W, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1

## వివా ఆనందానికి

మరపురాని సువాసనలుగల 4 రకాల మంచి సెంట్లు గాని 12 విగాని 6 లకే వి. పి. పోస్టు ఖర్చులు లేకుండా భారత్ సెంటు ఇండస్ట్రీస్ ఏలూరు, ఆంధ్ర వారు ప్రచారానికి పంపుతున్నారు.

అనుకోకుండా అతిథులు వచ్చినప్పుడు...





వారికి సాటిలేని సత్కారం

మిచ్చెల్స్,

**కిసాన్ పానీయాలు**

ఆరంజి స్క్వాష్ - లిమన్ స్క్వాష్ - లిమన్ బార్లీ - ఆరంజి బార్లీ - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్ స్క్వాష్ - లైంజూస్ కార్డియల్ మొదలైనవి.




మధురమైన ఈ పండ్ల పానీయం వారి కెంత బాగుంటుందో మీరే తెలుసుకోవచ్చును. మంచి పండ్ల రసాలతో చేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగూన సేవించవచ్చును. ఇవి మీ కుటుంబానికి కూడ తగినవి. ప్రతి వారం తప్పకుండ తీసుకోండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో ఉంచుకొనండి.

ఫలములు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.

కిసాన్ ప్రొడక్ట్సు లిమిటెడ్, బెంగుళూరు.


# ఉత్సవరాత్రి

గానం. అనపద్రకౌలుకూడా సంగీతం పాడుతున్నాయ్. వాటి ఛందస్సు వాటికి వుంది. అందులో ఆ బెంగాలీ యువతి స్మృతితో చక్కని సంగీతం మనోహరంగా వుంది, చంద్రుడు కూడా నాకేసి చూస్తున్నాడు. విన్నాం వర్షానికి పులకరిస్తోంది శరీరం. మబ్బుల గుప్పెళ్లను త్రోసివేసుకొని నక్షత్రాలు కళ్ళు నలుపుకుంటున్నాయ్. రైలు అనాంతంగా పట్టాలవిడిచి నిలువునా లేచి రోదసీకుహరంలోకి వెళ్ళిపోతున్నట్టు వుంది. నక్షత్రాల మధ్యనుంచే దూసుకుపోతున్నట్టు వుంది. అలా కిటికీలోంచి ఎంతసేపైనా చూడు. విసుగుపుట్టదు. చిత్రంగా మళ్ళీ మళ్ళీ మళ్ళీ రైలు అసలు కదులుతున్నట్టే వుండదు. ఆగినట్టూ వుండదు. కాని యావత్తు పంగలనం నిశ్చలంగా వున్నట్టు! ప్రయాణీకులు పక్కన వున్నట్టే వుండరు. నింగికీ నేలకూ మధ్య నేనే సేతువు ననిపిస్తుంది. కల్లోలాగా అంతా నేనే విస్తరించి, వ్యాపించినట్టు వుంటుంది. ఎవరెంగా, దూరదూరంగా, కనబడకుండా వున్నవన్నీ ఒక్కసారిగా ఒక మదుగులోంచే నిగిర్చి పూస్తున్న పారిజాతంలా కనబడతాయ్. స్వప్నంలోని కల్పిత శరీరంతో విహారించినట్టు. తెల్లని చంద్రుడే నేనయినట్టు తోస్తుంది. అంతేకాదు క్షణంపాటు మల్లెపూల పడిలేగని. మళ్ళీ నా శరీరాన్ని నేను గుర్తుపట్టుకోలేను. దీనినే పరధ్యాస అని పిలిచి వింటారు.

ప్రయాణం చేస్తోంది ఎవరో వూరు వెళ్ళటానికి. ఎవరినో చూడటానికి. కాని ప్రయాణం మధ్యలో ఇలాంటి అనాయాచిత అనుభూతులు కనూ వుంటాయ్. ఈ రెంటిలో ఏది ముఖ్యమో! ఓర నిత్యసత్యత... గిట్టుబాటు లేని వ్యాపారం... అంటారు మిత్రులు. అంతేకాదు. అలా కిటికీలన్నీ ఆక్రమించుకొని కూర్చుంటారు గదా. ఒక్క దూశూన్యంలోకి, నక్షత్రాల్లోకి, చంద్రుడికేసి, కొండల మధ్యనుంచి పొద్దుగా కనిపించే ప్రియుడిని, సముద్రుడిని కలవాలని పొంగిపోతున్న నదినదాలకేసి, దూరాన అడవుల్లో వక్రనృత్యం చేస్తున్న జ్వాలబాలలకేసి చూడరు. వాళ్ళకు సంబంధించిన వాళ్ళతో తప్ప మరి ఎవరితోనూ బాంధవ్యం పెట్టుకోకూడదనుకుంటాం. ప్రయాణంలో ఒక చోటనుంచి మరోచోటుకు చేరుకొంటాం. కాని ఇలా చూస్తూ వుంటేను, కదలకుండానే నక్షత్రంతో, మబ్బుతో, పాలవెలుగుతో, కొండశిఖరాలతో, లోయలతో, సెలయేళ్ళతో, నిశీధి నిశ్శబ్దంతో కలిసి ఎక్కడికో వారితో కలసి ప్రయాణం చేస్తున్నట్టు వుంటుంది. అసలు చేరవలసింది కాదేమో ముఖ్యం. ఇలా

ప్రయాణం చేశాం. మేం తృప్తిగా మేమూ!

"కాస్త ఆ కిటికీ వేస్తారా?" అన్నాడు అవతల ప్రయాణీకుడు.

"అబ్బ.. చలి వేస్తోంది...కాస్త ఆ కిటికీలు వేయించండి."

అవతల రెండుమూడు కిటికీలు మూసిపడుతున్నాయ్,

"ఫరవాలేదండి...అన్ని కిటికీలు మూసేయటం మంచిది కాదు" అని అన్నాను.

ఆ నేనిచ్చినటుంది సేషన్. సర్టిఫికేట్ స్నేహితుడి పనికుడు పలకరించినట్టు ఆగింది రైలు. ఆగీఆగగానే తలుపుకిటికీలోంచి రెండు పాదపద్మాలు నా తలపై అవతరించినయ్. పెట్టెలో ప్రయాణికులు నన్ను హెచ్చరిస్తున్నారు: "ఇదిగో ఎవరిని ఎక్కనివ్వకండి పెట్టెలోకి...కిటికీ వేసెయ్యండి."

ముఖం చూపించని ఆ అవతారమూర్తితో నే నేమని చెప్పేది!

రైలు మెల్లమెల్ల ఆగుతూ వుండటం ... ఒకటే...అర...కాలు నన్ను ఒలిద్రిక్కరిని సౌఖ్యలం జరుగుతూ నేవుంది. ముత్తానికి కూర్చున్నవారికి సుమారు సమానంగా ఉన్నాగానంచున్నారు. నేనుమాత్రం నా పూర్వజన్మ హఠయోగసిద్ధి ఫలితంగా ఎన్నెన్నో ఆసనాలు వేస్తూ వున్నాను. రైలు కదిలి తగ్గింది. ద్వారపాలకుల సేన నాకు హుకుం జారీచేస్తున్నారు. వచ్చే స్టేషనులో రైలు దాదాపు అరగంట ఆగుతుందని, ఎవళ్ళనీ ఎక్కనివ్వవని వాళ్ళ గోల.

మరి గాలికోసం ముక్కుపుటాలు పెట్టెలోంచి సాగాయి. తలుపు ఓరగా మాత్రమే తెరుచుకుంది. జిల్లా వారీగా సామానులు దాచుకొనివున్నయ్. నేనూ అత్యంత ప్రయత్నంతో ఆ సందులోంచి నా కున్న పాదాలు రెంటినీ ఎలాగో పైకి పెకలించాను. పెకలించానే గాని, ఆ పాదాలు నావిలాగా లేవు. నావి చిన్నవి. ఇవి ఎంతో లావుగా వున్నయ్. పైగా చెప్పులు కనబడవు ఏమితేనేం ప్రాణాయామంతో ఆ సందులోంచి బైటపడ్డాను. రెండడుగులు వేశాను. పాదాలు నా యాజమాన్యాన్ని ఒప్పుకుంటున్నట్టుంది. ఎవడో భుజానికి రాచుకున్నాడు. ఎవడు? సాక్షాత్తూ ఆ మహిషాసురుడే! రొప్పుతున్నాడు. మరి ఆ తలుపుసందులోంచి ఎలా దూరేపడ్డాడో! మంచినీళ్ళ పంపు ఎక్కడుందని హిందిలో అడిగాడు. రాజభాషమీది మర్యాదకు భంగం రానీయకుండా చెప్పాను: "ఆ చివ్వర వుందని". దానితో అతగాడు ఒకసారి తన లఘుకాయాన్ని సగౌరవంగా పరికించి, చిఱునవ్వు నవ్వి "కాస్త మీరు తెచ్చిపెడుతారా?" అని ప్రశ్నించాడు. పైగా తన చెల్లెలు గొంతు ఆర్చుకుపోతోం దంటాడు. పోని చెల్లెలి పేరిమిటనే పంపమన్నాను. ఇంకా బ్రహ్మచారినే అని అన్నాడు. ఆ మాట యింటే శెలగిన్యహూ గుర్? ఆ క్షణంలో నేను నవలా నాయకుడినై పోయాను. రెక్కలు వచ్చినయ్ నాకు.

అమాంతం చిన్నబిందెలాగా వున్న ఆ పాత్రవిశేషాన్ని తీసుకుని లంఘించా. చేతివేళ్ళకు అంచునడి తగులుతోంది. నేను సరి అశుచిని సహించలేనయ్యె. శుభ్రంగా తోలిచేప్పటికి. ఒక దక్షిణాది అయ్యారు "ఈ పంపు మీ ఒక్కరికోసమేనా?" అని ఆవేశంలో నిలేసి అడిగాడు.

గంట కొట్టారు. మా పెట్టెతలుపు బంద్. తలుపు తీయమంటే, "ఇందులో చోటు లేదు. పక్క పెట్టెలో ఎక్కవయ్యా ... వచ్చాడయ్యా...రైలు కదిలేప్పుడు" అని ఒకేసారి నాలుగు గొంతులు. "నేను యీ పెట్టెలోవాడినే" అన్నా వినిపించుకోరు. అవతల ఆ బెంగాలీ యువతి, అన్నగారు హిందీలో ఘోష పెడుతున్నారు. జయపతాకగా నేను ముందే నీళ్ళ గిన్నె పైకెత్తాను. ఒక్కసారిగా బెంగాలీవారి ప్రశంసల సుడిగాలికి రైలుతలుపు కొద్దిగా తెరుచుకుంది. మళ్ళీ ఎలాగో నాచోటు నాకు దొరికింది. చివరిసారి గంట మ్రోగింది.

ఎవరో తలుపు తోశారు. "ఇందులో చోటు లేదండీ...పక్క పెట్టెలోకి వెళ్ళండి" అన్నాను.

"అదేమిటి స్వామీ! నేను ఈ పెట్టెలో వాడినే...కొంచెం గాలికని దిగాను..." అని అంటూను.

తేరిపార చూశాను. పెట్టెలోని ముఖం కాదు. గార్డు ఈలవేశాడు. మళ్ళీ అగంతుకుడు అంటున్నాడు.

"అదేమిటండీ...ఎక్కనివ్వండి నన్ను.. పెట్టెలో వాణ్ణి..."

ఆ యువకుడు జవాబిచ్చాడు: "మీ రెవ్వరో?"

"ఇవాళ్టి బతికి ఇప్పుడు అబద్దమాడుతావా బాబూ!" అని ఆ పెద్దమనిషి నాకేసి చూశాడు.

"ఛా! ఎందుకాడుతాను అబద్ధం?" అని తలుపు పట్టిచ్చాను. యువకుడు చిరాకుపడ్డాడు.

"తలుపు సాంతం తెరవండి.. ఈ సందులోంచి ఎలా రావటం?" అన్నాడు పెద్దమనిషి.

"అంతకన్న తెరచుకోదు ... ఒకసారి ప్రయత్నించండి మళ్ళీ.. అన్నాను.

ముగ్గురి సాయంతో ఆయన చేతులు పుచ్చుకొని లోపలకు లాగాం. విపరీతంగా నిట్టూరుస్తూ ఎలాగో లోపలపడ్డాడు.

కొత్త ప్రయాణీకు డన్నాడు.

"పదివేల రూపాయల జరిమానా పడినా దారిన నేను ఊరుకులెత్తుతుంటే, తలుపే తియ్యరేమిటయ్యా...."




నారసింహ లేహ్యం

బంగారుతో చేరినది. మేహము, పిత్తాశ, విస్ఫత్తున వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద వమాజం, పెరిడేపి (PO) నెల్లూరుజిల్లా.

తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయ కమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అపన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమ చేత యిబ్బందించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, కాళ్లనమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు పుట్టుకొంతగడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది బాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, ప్యాకావిటి కరముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్దివ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటె యెక్కువరకాల ఆహారపదార్థములు తినకొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

అభించు స్థలము

Venus Research Laboratory (A. P. W)
P. O Box No. 587, Calcutta.

# ఉత్పవరాత్రి

ఎందుకో అప్రయత్నంగా నా కళ్లు అతని లాల్చీ పక్క జేబుమీద వాలినయ్. మామూలుగా చాలామంది చొక్కాలకు ఒక జేబు మాత్రమే వుంటుంది. కాని కొందరికి రెండు, లోపల చాలా జేబులు వుంటయ్. ఈ పెద్దమనిషి వాళ్లలో ఒకడు లాగానే వున్నాడు. కనపడిన వాటన్నిటినీ చేతనైతే ఒక్కొక్క జేబులో మడిచి పెట్టేసుకోవాలని వుంటుంది.

గార్డు ఈలవేశాడు.

"తియ్యండి దబ్బున తలుపు"

ఏదో సన్నని గొంతు. కిటికీలో గాలికి జుట్టు రేగుతున్న ముఖం. మబ్బులను విదిలించేసుకుంటూ చంద్రబింబం నా కళ్లెదుటకు వచ్చినట్టుంది. ఇంకా మేఘశకలాలు అంటుకొని వున్నట్టు. చోటు లేదంటున్నాడు కొత్త ప్రయాణీకుడు.

"చూస్తారేమండీ.. తియ్యండి తలుపు" అదే సన్ననిగొంతు.

మాట్లాడింది ఆ లేత పెదవులా? లేక ఆ కళ్లా?

"నన్నే! ధన్యోస్మి."

"ఊ.. ఇదిగోండి బెడ్డింగ్"

అమాంతం హోల్డ్ ఆల్ ఒకటి నామీద పడ్డది. లేచి అందుకున్నా.

"ఇదిగో సూటుకేస్"

"నన్నే! పాత్రోస్మి."

గార్డు ఈలవేసేశాడు. రైలు కదులుతోంది. మంచినీళ్ల డబ్బా, చేతిసంచి వగైరాలు ఏవేవో దూసుకొవచ్చి పడినయి. తలుపు సందులోంచి పాముపిల్లలా ఆపడుచు పెట్టెలోకి రానే వచ్చేసింది. మయూర నృత్యం చేస్తోంది నా మనస్సు.

"ఇక్కడ కూర్చోటానికి కొంచైనా చోటు లేదు."

"పక్క పెట్టెలో ఎక్కబోయారా?" అన్నాను. కేవలం లాంఛనానికి.

"వాళ్లు తలుపు తాళం వేసేశారు" అంది.

ఎవడో అందుకున్నాడు.

"అది ఆడవాళ్ల పెట్టె కూడా. ఆడవాళ్లు ఆడవాళ్ల పెట్టెలో కూర్చోక మగవాళ్ల పెట్టెలో తయారవుతారు."

ఆవిడగారి సామానంతా సర్ది కొంచెం తల పైకెత్తాను. ఆ మహిషాసురుడు సెలవిచ్చాడు. "మిత్రమా! చాలా భాగ్యాన్ని సె[illegible]న వేసుకొన్నావు" అని నాకేసి చూసి ఇంచుమించు పకలించాడు. భాగ్యత! బ్రతుకు బరువైపోయింది నాకు అలతెంగని మాసి!

ఏమనాలో నాకేమీ తోచలేదు. సామాను సర్దేప్పటికి నాకు కూడలు లాక్కువస్తున్నయ్. పుటుక్కున ఆ యువతి కొంచెం ఇంగ్లీషులో జవాబు చెప్పేసింది. "ఆయనకేం ఫరవాలేదు" అని.

పాపం ఆ మహిషాసురుడు కళ్లు ప్పగించి చూస్తున్నాడు. గొంతుకేదో గొణిగింది గానీ అది బెంగాలీ కాదు, ఏ భాషా కాదు. వాడి, ఆంగ్లం గాదేమో!

రైలు వేగం అందుకుంటోంది. సుమ్మంలో ప్రయాణీకురాలు, నేను ఎదురు బొదురుగా కూచున్నాం. రైలు పెట్టె గట్టిగా వూగితే, మా ముఖాలు ఢీకొనేట్టు వున్నవి. నా పక్క చుట్టూ ఎదురుగా ఆవిడగారి హోల్డ్ ఆల్ సామాన్లపైన వేసి, దానిమీద కూర్చున్నాను. ఆ యువతి అటు ఇటు చూస్తోంది గాని, నా సత్కారాన్ని అందుకోలేదు.

(51-వ పేజీ చూడండి)


అందమునకు ఆరోగ్యమునకు

వసంత్

చందన సబ్బు




వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,

వసంత్ నగర్ 6 మదరాసు.

Z-544-TG A

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....అంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును




రీటా అందమైన కేశములను, పెంచును.

రీటో కంపెనీ, మద్రాసు.

R.1-76

# ఉత్సవ రాత్రి

(14-వ పేజీ తరువాయి)

మళ్లీ అడిగాను కూర్చోమని,

"ఉహూ!"

"కూర్చోండి. హోల్డ్ఆల్ మీద"

"సుంమా నే వుంటాను."

ఇదేమి భగవాన్!

"మీరు నుంచోటం...... నేను కూర్చోటం...' అన్నాను ఇంకా నిలబడి.

"ఫరవాలేదు మీరు కూర్చోండి"

ఇంతలో అంతకుముందు ఎక్కిన ఆయన గొంతు సవరించాడు.

"ఏమమ్మా.. నువ్వు కూర్చుంటే కూర్చో ...లేకపోతే నేనన్నా..."

మేమంతా నిర్ఘాంతపోయాం— ఆ ఆసామి జబర్దస్తీకి.

నేను కాస్తా అక్కడి హోల్డ్ఆల్ మీద కూర్చొని, ఆమెను నా పరుపుచుట్టమీద కూర్చోమని ఇంచుమించు గదమాను. ఎలాగో కూర్చుంది. ఆ లగుస్తుల పున్నాగపొమ్మను కిందకు వంచాను. దూరంగా ఎగురుతున్న గాలిపటాన్ని నా గాలిపటంతో దగ్గరకు లాగాను.

"నా చేతిసంచీ ఏదండీ?"

ఆ మాటలైతే వినబడినయ్ గాని, నా కంతా అయోమయంగా వుండి మనస్సుకు పట్టలేదు. ద్వారపాలక వృత్తితో వళ్ళంతా తిమ్మిరెక్కుతోంది. కాలు ముందుకు వెళ్ళిందో వెనక్కు వెళ్ళిందో కూడా తెలియ లేదు. అదేంటో ఒక్కొక్కప్పుడు దిక్కులే తెలియవు. అటు మరోపక్కకు ఏడు ఘూల అంచుమీదనుంచి ఇంద్రధనుస్సును వంచాలని చూస్తోంది.

అలిసిగారు నా భుజాన్ని తట్టినంత పని చేసి, "ఏది నా చేతి సంచి?" అని అడిగింది.

"నాకేం తెలుసు?" అన్నాను.

"పాపం ండీ......అందులో పైకం వుంది.."

"అ!"

"మీరంగుకున్నారుగదండీ!"

సామాన్లలో ఎక్కడా వెతగానీ, ఆ సామాను స్వరూపాలు గుర్తే లేవు

"చేతిసంచి కాస్తా తీసేసుకోటమే గాని తిరిగి ఇవ్వటం తెలీదుగా?" అని అన్నది. నవ్వింది అంతా కూడా గొల్లుమన్నారు. నా పక్క చుట్టకిందనుంచి సంచి తీశాను.

"కష్టపడ్డారు...కూర్చోండి!" అన్నది.

"తినరు..."

"ఎప్పుడుండా..."

"మీ కింత మొండితనమైతే ఎలా?" అన్నాను.

"కాబట్టే జయించుకోవస్తున్నా!" అంది గర్వంగా.

"ఎవరిని?"

"మిమ్మల్నే..."

"నన్నే!" అని మాత్రం అనగలిగాను.

"ఏ!" అని నవ్వుకున్నది. మాటలు కోయ్యముక్కలూ కావు. ఇటుకముక్కలూ కావు. అవి రంగులు. వాటిలో ఇంద్రధనుస్సును ఎలా చేయాలో ఈమె కెవరు నేర్పారో!

అటుపక్క బెంగాలీలు కిలకిల నవ్వారు.

యువతి మెల్లగా భావ్యం చెప్పింది.

"తలుపులు తీయమన్నారు ముందు... తీశారు......తర్వాత....సామాను అందుకున్నారు...సర్దారు...నన్ను రానిచ్చారు... కూర్చోమన్నారు......ఇదంతా జయింపు కాదండీ..."

"ఓ... తప్పకుండా..." అని నవ్వాను.

"ఓడిపోకున్నారుగదా!" అని మళ్ళీ నవ్వింది.

అటుపక్క బెంగాలీలు మళ్ళీ కిలకిల నవ్వారు. ఆ తెలుగు యువతి వారికేసి చూసింది.

"ఆంధ్రులకన్న బెంగాలీలు బాగుంటారు కదూ" అని అన్నాను.

ఆమె ఏం మాట్లాడలేదు.

"బెంగాలీ స్త్రీలు" అని రెట్టించాను.

"ఆ మాట వాళ్ళకే చెప్పండి పాపం" అంది.

గాలికి ఆమె జుట్టు రేగి కనుబొమ్మలపై నాట్యమాడుతోంది మబ్బులు చంద్రుడితో దోబూచులాడినట్లు. పద్మంతో భ్రమరాలు పరాచకమాడినట్లు...

'అందరూ తెలుగువాళ్లూ మీలా గావుంటే ఆమాట ఎందుకంటాను?' అని నష్టపరిహారం చేసుకున్నాను.

ఆమె ఏమీ మాట్లాడకపోయినా, ప్రసన్నురాలైందనే అనుకున్నాను. అసలీ అపరిచిత యువతితో ఇంతగా మాట్లాడుతోంది నిజానికి నేను కాదేమో. ఆమెతీరు తెన్నుల్లో ఏదో వుంది. తాను సోదరసంలా వుంటానే మీకొక, ఇతలవాడిని కూడా చూపుతో, వైఖరితో. మాటలతో కుండలులా కప్పిగంతులు వేయిస్తోంది. ఆమె మెడ నా మెడలానే వుంది. ఆ వయస్సుకు మనదేశంలో మొహంలో పసివలసిన వేగ్నిప్పందలేదు ఆ పమిటి ధారణలో అంతగా పాతివ్రత్యమూ కనబడలేదు. అసలా శరీర సంచలనంలోనే ఏదో కొంత స్వైరలక్షణం వుంది. వడి ముందుకు వేసుకొంది. ఎవరీ యువతి?

అసలు యౌవన—హృదయంలోనే వుందేమో ఈ మహత్తు అంతా. శరీర మంతటా ఏదో మాధుర్యం మెరుపుతీగలా మెరుస్తూనే వుంటుంది సాదలచాటున ఏ లేడియో చెంగుచెంగున గంతులు వేస్తున్నటు.

"పాపం.. ఒంటరిగా ప్రయాణం చేస్తున్నారు......రైలెక్కించటానికి కూడా ఎవరూ వచ్చినట్లు లేరు." అన్నాను.

'ఒంటరి ఏముందీ? తమరు తోడు ఉన్నారుగా!" అని అంది

ఇంతకన్న ఎక్కువగా ఆమె కళ్ళు మాట్లాడినయ్.

మంచివేగంలో వెళ్తోంది రైలు. ఒక్కొక్కప్పుడు ప్రయాణాలు ఎరగనివాళ్ళను ఏకం చేస్తయ్ అసలీ వేగంలో కూడా ఏదో వుంది. పంజరంలోంచి పిట్ట పారిపోతుంది. అలాగే మామూలు నిగ్రహపు పట్టులోంచి, గుప్పిటలోంచి మనుష్యుల్ని విడిపిస్తుందేమో వేగం. నా మటుకు నేను కొలది క్షణాల క్రితం కలిసిన ఈ పడుచును అప్పుడే సుపరిచితగా ఎంచేస్తున్నాను. క్రమక్రమంగా నా కళ్ళు చనువుగా ఆమె కళ్ళల్లోకి చూస్తున్నయ్. ఆమె తన దృష్టిని పక్కకు తిప్పించుకోవాలనుకున్నటు కొంత నటించి, తర్వాత నా చూపులను అంగీకరిస్తోంది అయితే సర్దా, లేకపోతే వ్యభిచారం ఈ రెంటిని మాత్రమే సహించే దేశంలో ఇలాంటి అపరిచితల మధుర స్నేహాలకి తావులేదు. అయినా ప్రయాణాల్లో ఇలాంటివి సంఘటిస్తూ వుంటయ్. అదేమోగాని కిటికీలోంచి ఆకాశంకేసి చూడటం నేను మానేసినా, ఆమె కేసి పదే పదే చూస్తున్నా, ఆమె ముఖంలోనే ఆకాశమంతనూ అవలోకిస్తున్నాను. ఎంతో అద్దగా దువ్వుకొన్న ఆ వతుజాటు పెద్ద నల్లమబ్బులా వుంది. కళ్ళు నక్షత్రాలా మెరుస్తున్నయ్. గాలికి కొట్టుకుంటున్న జరీకొంగు మెరుపులా మెరుస్తోంది. కిటికీ దేనికి? నా మనస్సుకే కన్నులున్నే! ఇలాంటి పద్మిని పనసక గుండెల తలుపులన్నీ తెరచుకుంటను. ఆకాశంమీద నల్ల తెరవేసే ఒక్కసారి లాగేసినటు వుంటుంది.

ఆగింద రైలు ఏదో స్టేషన్లో. మంచి కోపస్వరంలో గార్డు మా పెట్టెముందు అరిచాడు. "ఎవరండీ ఆ లేడీ ప్యాసింజరు. ఈ స్టేషన్లో దిగి టికెటు డబ్బు ఇవ్వమని చెప్పినా, రానే లేదు." అని వెళ్ళిపోతున్నాడు.

"హాల్లో... నే నేనండి..."

"ఏంటి...మరి అలా కూర్చుంటే అయిపోయిందా...ఇదిగోండి టికెటు కాగితం." అని టి. సి. గొణిగాడు.

"నా లేటు కేనా?" అని అన్నాడు మళ్లీ.

"ఆ!"

టికెటు కలెక్టరును శాంతిపరచాను. ఆయన చికాకుపడాడు.

"ఇంత వాకు బోధ చెయ్యకపోతే మీరే వచ్చి అడిగాకు టికెట్టు తెచ్చి పెట్టక

# ఉత్సవరాత్రి

పోయూరా?" అన్నాడు.

ఆమె అందుకుంది.

"అసలు నేనే ఆయన్ని ఇక పంపుదామని అనుకుంటున్నాను. ఇంతలో మీరే వచ్చారు!"

"అయితే, ఆయనకి నా టిక్కెట్టు వుందా?"

"అ.....అనుకున్నానండీ..." ...తిల చూపాను

అతడు నాకేసి తిరిగాడు.

"మీరు మాత్రం టిక్కెట్టు కొనుక్కొని, ఆవిడకు టిక్కెట్టు కొనకపోవటం ఏమిటండీ" అన్నాడు.

"ఏమీ లేదు" అన్నాను.

"ఏమిటీ క్షుద్ర వివాదాలు......చిరాకులు రానివ్వను గాని, టికెటు కొనుక్కోకుండా వుంటారా?' అని నాకేసి మళ్ళీ చూశాడు.

"థాంక్స్.. ఇక మళ్ళీ చికాకులు పడకండి" అని ఆమె నవ్వి టికెటు కాగితం తీసుకున్నది తొందరపడి. అందుకు నేనే చేతులు చాచాను.

కదిలింది రైలు. "బాధ్యత తర్వాత బాధ్యత తప్పదు" అని ఆ తిరగది ప్రయాణీకుడు వారి ప్రసంగం చేశాడు. ఈ సారి రాజభాషలో నే మాట్లాడాను.

"చేసే ఈ అమ్మాయిలాగా నే ప్రయాణాలు చేయాలి సామాను సర్దుకోక్కరేదు. టికెట్టు కొనుక్కోక్కరేదు...." అన్నాడు ఒక తెలుగు ఆసామి

ఆ అమ్మాయి ఏం అనలేదు.

రైలులో అందరికీ వారు కునికిపాట్లు పడుతున్నారు. నాకూ నిద్ర స్వాధీనం తప్పుతోంది. ఎదురుగా కూర్చున్న ఆమె చేతులు రైలు వేగానికి నా చేతులకు తగులుతున్నాయ్. గగనంలోకి చూసినా చంద్రబింబం ఆమె ముఖబింబంగానే కనబడుతోంది. ఒక్కొక్క పుస్తకం చదువుతుంటే, ఏదో ఒక్క విషయం గాఢంగా హృదయానికి హత్తుకుపోతుంది. అలాగే ప్రకృతి దృశ్యాలను చూస్తున్నా. అంతే కాదు ఒక్కొక్కప్పుడు ఎదో ఒక మనిషి కూడా అలాగే గుండెల్లో గూడుకట్టుకొని, ఇక అక్కడనుంచి కోకిలలా కూస్తూ వుంటుంది అయినవాళ్ళైనా అలా గాఢంగా హత్తుకోరు. ఏమోమరి. కాని ఇలా దారిలో ఎప్పుడో తారసిల్లిన మనిషిమాత్రం చెరపరాని చిత్రంగా వుండిపోతుంది హృదయఫలకాన. ఏదో అనిర్వచనీయమైన జీవితకి బహుశా ఇలాంటివారిలోంచి కట్టలు తెగి జలపాతంలా మనను ముంచేస్తుందేమో. నిద్రపోతున్నవాడిని లేపినట్టువుంటుంది. ఈ యువతి పంకోదరహితమైన చైతన్యపు సంపెంగతోటలో పరవశుడనై సంచరిస్తున్నాను. ఇన్నాళ్లలో నే ఈ అనుభూతి నాకు లభించింది. అసలీం రాత్రియే ఉత్సవరాత్రిగా వుంది.

నిజానికి అసలు ఈ జీవితపు ఆరాటమంతా తనను నిత్య జీవితపు మహానిద్రలోంచి మేల్కొల్పే ఉజ్జీవి చేరటానికేనేమో... కాని ఎందుకో అది సామాన్యంగా సాధ్యం కాదు. పురుషుడికి తగిన స్త్రీ గాని, స్త్రీకి తగిన పురుషుడు గాని లభిస్తే అసలీ జగన్నాటకం ఆటకట్టుతుందేమో. ఆ తాదాత్మ్యంలో, తన్మయతలో, మహాయజ్ఞంలో పొందే పరమప్రశాంతి ఇంకా అనాదిస్వప్నంగానే వుంది ఎవరికి తెలుసు? యావత్తు జీవిత జంఝాటానికి కారణం చాలావరకు స్త్రీ పురుషుల సరిపడని భాగస్వామ్యమేమో! అసలింతటి సమవుజ్జీల కలయిక సాధ్యమే కాదేమో! ఈ తాదాత్మ్యమునే అనుభూతిని శాంతిలో దానినే అనుభవించాలేమో! ఎవరో కవ్వుకి సహజీవనంపై ఆధారపడవాడదేమో? ఇలా అనే తోస్తుంది ఒక్కొక్కప్పుడు. ఇదంతా, ఈ ఏకాంతా ... త్త

> టీచర్ : అరె పురుషోత్తం! అలెగ్జాండరును ఎదిరించిన రాజెవరురా?
>
> పురుషోత్తం : పురుషోత్తం రాజా సార్!

అనుభూతుల అనంతలోకాలోకి మనను మేల్కొల్పి సంపాదమేమో! జన్మంలోంచి ప్రాణంతో మేల్కొన్నాను. ప్రాణం లోంచి మనస్సుతో మేల్కొన్నాను. ఇక్కడ కలుస్తున్నాం స్త్రీపురుషులంగా ఇక ఈ మనస్సులోంచి మరి ఇంకేదో మేల్కొంటామేమో...ఏమి ... అనాదిగా ప్రశ్నించి ...యులంటూ నే వున్నారు. వివాదాలు రెండు. కాని ఆత్మ ఏకమే, ఒక్కటేనని. అలాంటి ఏకాత్మానుభూతితో మేల్కొంటామేమో! మేల్కొన్న ప్రతివాడూ ఇదే అంటాడు. శరీరం చాలించినా కూడా, ఎక్కడో ఎలాగో శాశ్వతంగా వుండేటు, వున్నట్లు చెప్పుతాడు.

మనోహరమైన ఇంద్రధనుస్సు, సాగర తరంగనృత్యం, మహోన్నత గిరిశిఖరం, పడుకొన్న పసిపాప చిరునవ్వు, అంపశయ్య మీద ఆ మహామహుని ప్రసన్నత వీటిని దర్శించినప్పుడు, ఇలాంటి ఏదో శాశ్వతత్వంతో, పరమానందంతో మేల్కొన్నట్టు వుంటుంది. కాలగమనపు ప్రవాహం తెలియదు. ఆ క్షణంలో యుగయుగాలుగా ఇట్టే గడిచిపోయినట్టు వుంటుంది. మరి ఏ ఇతర ఆధారం లేకుండా అలా ఆ అనుభూతిలో వుండిపోతాం అలాగే ఒకానొక సౌందర్యసుందరిని, మహా దివ్యస్వప్నం వున్న మనిషిని నా నేస్తంగా ఇట్టే మర్త్యలోకంలోంచి ఆ అమరలోకంలోకి ద్వారం తెరచుకుంటున్నట్టు వుంది.

నా కిందుకో ఈ భావనచాలు పడుచును చూస్తుంటే, అలా తోస్తోంది. ఎవరీమె? ఆమె దిగే స్టేషన్ వేరు. నేను దిగే స్టేషన్ వేరు. నేను బయలుదేరిన స్టేషన్ వేరు. ఆమె రైలెక్కిన స్టేషన్ వేరు. కాని తాత్కాలికంగా ఈ సాన్నిహ్యంలో కలిశాం. నా అదృష్టం తాలకటికమైన అనుభూతినిమాత్రం అనుభవించగలుగుతున్నాను ఆమె అనుభవిస్తోందా? ఏమో... నే ననుభవిస్తున్నా కాబట్టి ఆమెకూడా అనుభవిస్తున్నట్టే నాకు తోస్తుంది. పోనీ ఆమె అనుభూతి ఎలా వుంటేం? అసలీ అనుభూతియే అరుదు. ఇక సమానుభూతి కూడా!

"కాస్త ఆ కిటికీ వేస్తారా? చలిగాలి వేస్తోంది.." అన్నది మెల్లగా ఆమె నా భుజంపై ఆమె ముంగురులు కొత్తపు పొరలా తేలుతున్నాయ్ అంతే వాటి ... అవసరం.

కిటికీ? ఎక్కడ? చలిగాలి ఎటునుంచి? అసలు కిటికీ సంగతే మరచాను. అవతల తరాశాలంకులూ గుర్తులేదు. అసలు రైలు కదులుతోందా లేదా. కదిలితే వెనక్కా ముందుకా? అంతే కాదు అసలు నేను రైలులో వున్నానా? లేక కేవలం ఇది కలగా? అసలింత సత్యమా? స్వప్నమా? సత్యమైతే ఎట్టిసత్యం. స్వప్నమైతే ఎట్టి స్వప్నం? ఈ రెంటి భాగా బాంధవ్యమేమిటి? ఇలాంటి ఒకానొక విచిత్ర మధుర తిమధుర భావనాస్వప్నలోంచి ఈ యువతి నన్ను నేలమీదకు దింపింది. కిటికీ వేసేశాను.

"అవును నాయనా! మీరు కిటికీ వేయకుంటే వేస్తావా? అన్నాడు పాత ప్రయాణీకుడు వినీవినబడనట్లు. అవతల ఎవ్వరెవ్వరో నవ్వుకున్నారు.

పదివేలు జరిమానా వేయించుకొన్న ఆసామి అంటున్నారు.

"ఎదిరే ... జరిమానా పడి నేను వసే తలుపే తియ్యకపోతివి కాస ... గొంతు వినేప్పటికి సామాన్లు సర్దేశావే! టికెట్టూ అంటుకోబోయావ్ ... అసలు కిటికీ వేయకుంటే వేసేశావు ... అసాధ్యుడవు!"

నేనేమీ అనలేదు. నిజానికి కొంతసేపు నుంచి నాలో ఒకవైపు కోపదీపాలు వెలుగుతుంటే మరోవైపు, వలపురికి గెండినవైపు ఏదో మాంద్యం కొంగుచికటిలా కమ్ముకుంటోంది అసలు కూడా నవ్వినా నా రైలు చక్రాల కిందపడేసినా, నిశ్చింతగా చక్రాలచుట్టూ గిరగిరా తిప్పుతూ ఎర్రగా

మోగిస్తూ తిరిగేవాళ్ళని.

నా ప్రయాణీకుడు నాతరఫు సంజాయిషీ చెప్పాడు

"బెంగుండి... ఆపద... ఒక్కత్తె... ఒంటరిఅనివాళ్ళను వదిలేసి పాపం ఆయన ప్రయాణం చేయలేడు."

ఆమె నిర్విరపాటుతో నాకేసి చూసింది. తప్పించి ఎగసినట్లు దూసుకుపోతోంది రైలు. జనం నన్ను తలుపుకు ఒదిగి చూస్తున్నారు. ముట్టిగిడి సిగరెట్ల ధూమాలు పోటాపోటీలుగా అంతా వ్యాపిస్తున్నాయ్. నా చేతుల్లో ఆమె తలుకొని వున్నాయనీ అప్పుడే తెలుసుకున్నాను. వెనక్కి లాగుకున్నాను చేతులను గబగబ. ముక్కాయ్ ఆమె గాజులు. ప్రయాణీకులందరూ బెంచిలమీద నిద్రల్లో వున్నారు. రైలుగదిలోపలి దీపాలు మిణుకు మిణుకుమంటూ చీకట్లో కలిసిపోతున్నాయ్. రూపురేఖలు స్పష్టంగా తెలియని ఏదో విచిత్రలోకంలోకి వివశులమై, అస్వాధీనులమై వెళ్ళిపోతున్నట్లు వుంది నిశీధిలో వున్నదేమో ఆ మహాత్మ్యం. అసలు రైలు సూటిగా కాక, వంకరగా కాక, గుండ్రంగా తిరుగుతూ తానే తిరుగుతున్నట్లుగా వుంది. భూమ్యాకాశాలు చెమ్మచెక్కలాడుతున్నట్లు ప్రతిదీ గుండ్రంగా తిరుగుతున్నట్లు.

"కిటికీ తెరవమంటారా?" అని అడిగింది

గొంతు మారింది అంతకు మునుపున్న చాపల్యం లేదు. ఏదో ఆత్మీయత, గౌరవనీయత స్ఫురిస్తోంది. ఒక్కసారిగా ఆమెను స్త్రీమూర్తి ఎందుకో ఆవహించింది,

"అక్కర్లేదు...చలిగాలి వేస్తోందిగా" అన్నాను.

ప్రయాణీకులు గుర్రు కొట్టుతున్నారు.

"నా మూలంగా మీకు ఇబ్బందికలిగింది" అని తడబడుతూ అంది.

అంతవరకూ ముందేసుకొన్న జడను వెనక్కు విసురుకుంది.

"ఇబ్బంది ఏమీ లేదు..."

"వాళ్ళు కిటికీ మూయమన్నప్పుడు ఎందుకు మూయలేదు?" అని అడిగింది. చిన్నపిల్లల ధోరణిలో ఆమె మాటలు మాధుర్యాన్ని తెచ్చింది. నామీద తనకేదో అధికారం వున్నట్లు! నన్ను చివాట్లు పెట్టవచ్చునన్నట్లు.

"ఇంక అప్పటికి తమరింకా రైలు ఎక్కలేదుగా!" అన్నాను.

నవ్వాపుకోకుండా చిరునవ్వు నవ్వింది. మెరిసిన కళ్ళు లజ్జా సౌందర్యంతో. వళ్ళంత కూడా కుంకుమ కలిపిన సన్నజాజితీగలా కదిలింది.

"పరాయివాళ్ళతో ఇంత చనువుగా మాట్లాడటం మీకు అలవాటా?" అని అంది.

"ఎవరికెవరం పరాయివాళ్ళం? రైలు ఎక్కనంతకాలే పరాయితనం. రైల్లోకి వచ్చాక..."

"వచ్చాక..."

"కలసి ప్రయాణంచేసేవాళ్ళమే..."

"కొంపతీసి మీరూ వాల్తేరుదాకా వస్తున్నారా?"

"బెజవాడలో టిక్కెట్టు మార్చుకుంటాను....."

"నేను మీరనుకొన్నంత వ్రగిదానిని కాను" అని మౌనం వహించింది

నా జోన వేలిని తన జోన వేలితో నొక్కుతోంది కౌగాలనే ఎగసినట్లు చూస్తున్నాను. ఎవరీయువతి? ఇంగ్లీషులో అంతకుమునుపు విరుదుగా మాట్లాడింది జరీ అంచుచీర. అదే, అందమంటే ఇదీ అని నిర్ధారణచేయటం కష్టం. వలపు కొందరికి అందంకింద రాదు. కానీ దానికూడా వన్నెవారంగా మెరిపిస్తున్న ఆమె జీవితకళ అటువంటిది. కబుర్లు ఎంచి పంచిన నల్లతామరలా వుంది. తన వంపులని చూర్ణించిన కౌగాల నా జోనవేలిని నొక్కుతోంది ఆమెతీరు నా మోకాళ్ళకు అని అనకట్లు వుంది రైలు ఊపుకు ముందు ముందుకు తిరుగుతోంది. దిగంతాలల్లో భూమ్యాకాశాలు పరస్పరం తాకినట్లు!

తప్పకుండా ఆగిపోయింది రైలు. అది మామూలుగా వేగాన్ని తగ్గించుకునే ఆగింది, కాని నాకలా అనిపించింది. అంతేగాదు. వెలకొండి తళ్ళు ఆ చిమ్మచీకటిలోనికేసి చూస్తున్నట్టువుంది. ప్రయాణీకులు మగతనిద్రలో కళ్ళు తెరచి చూస్తున్నారు. తలుపు తెరిచి ఆమెనన్నూ కూడా దిగమంది. ఎదురుటవైపు నుంచి ఏదో రైలు రావాలిట. ఇంకా సిగ్నలివ్వలేదు. కొన్నిపు ప్లాట్‌ఫారంపై తిరుగుదామనుకుంది. దిగాను.

"చలిగాలి పీకొరేమిటి" అన్నాను.

ఇద్దరం ప్లాట్‌ఫారంమీదున్న ఒక పెద్ద చెట్టుకింద నుంచున్నాం. చలిగాలి ఆమె జుట్టంతా చిక్కుపడేస్తోంది. కిటికీ సందుల్లోంచి వంగి వెలికివాళ్ళ ఆ జుట్టులోంచి ఆమె చూపులు నాపైపడుతున్నాయి ఎదురుగానున్న మొదటి తరగతి పెట్టె అద్దాల వెనక మోతుబరి ప్రయాణీకులు మునగదీసి వున్నారు. దూరాన్నుంచి ఇంజన్ కూత విన్పిస్తోంది. పైన పక్షి తొలికూతకూడా కమ్ముతూ వస్తున్నట్టుంది. రైల్వే పోర్టరొకడు ప్లాట్‌ఫారంమీద తచ్చాడుతున్నాడు.

"నేనేం తప్పుచేశానని నా జోనవేలు నొక్కారు?" అని అడిగాను నవ్వుతూ.

"నన్ను మీ పెట్టెలో ఎక్కనివ్వరేమో" అంది. కాని కంఠంలో దుఃఖం కలిగింది. ఏదో తడుముతున్నట్లు వుంది. ప్లాట్‌ఫారం మీద దేకుతూ ఒక వికలాంగుడు మా దగ్గరకు వచ్చాడు.

"బాబూ...రెండు కాళ్ళూ పోయినయ్ యుద్ధంలో..."

రైలులో ఒక ప్రయాణీకుడు మరొకనితో: "బండ్లు ఇప్పుడు మరీ ఆలశ్యంగా వస్తున్నవి. టైంటేబిలు ప్రయోజనమే లేకపోయింది"

"బండ్లు లేటుగా రాకుంటే మరి వైటింగ్ రూమ్ యొక్క ప్రయోజనం?"

ఆ కుంటివాడు మాట్లాడుతున్నంతసేపు వణుకుతూనే వున్నయ్. ప్రపంచమే రెండుముక్కలుగా తెగినట్లు ఆమెపాదాల చుట్టూ గిరగిర తిరిగాడు. చేతిసంచిలోంచి ఏవో పైసలు పడేసింది వాడిచేతుల్లోకి ఆ మసక మసక చీకట్లలో వాడొక మబ్బులా కదలిపోయాడు.

'నీవెర్రని అనుకుంటున్నారు'" అని అంది

"కాలేజీలో చదువు..."

"ఇంగ్లీషులో మాట్లాడావనా..."

"......... ......'

"చదువు స్కూల్ ఫైనల్ వరకే చదివాను.. చిన్నప్పటి నేస్తాల నేర్పడం ఇంగ్లీషు మాట్లాడటం బాగా చేతయింది"

"అయితే వాల్తేరు ఆసుపత్రిలో నర్సా మీరు"

కాదని తలవూపింది.

ఆ కుంటివాడు ఏదో పెట్టెలపు సందులోంచి దూరుతున్నాడు

"మీరేం చేస్తున్నారు...ఇప్పుడు" అని అడిగాను.

"ఏమని చెప్పను?" అని అంది నాకళ్ళలోకి చూస్తూ

"ఏం? ఏమీ చెప్పకూడదా?" అన్నాను.

దూరంగా ఆకాశంలోకి చూస్తోంది. మబ్బుముక్క చీల్చుకొన్నాడు చంద్రుడు. తెలవారేముందు మహోన్నతంగా ఒకటి జగత్తంతటా అలుముకుంటోంది దొంగ పగులను చోరులు ఇళ్ళకు చేర్చుకొనివుంటారు. ఎవరో కాంతకు కలిసి కడిగేసుకునే వేళ. జాణ అయిన పూజారిణి ఎవత్తో విటుడికి దొడ్డిదారి చూపిస్తూ వుంటుంది. గాదసపు ముసలి దగ్గుతో తులసికోట ముంగిట పూజిస్తూ వుంటుంది

స్పష్టాస్పష్ట స్వరంలో అంది.

"నిమరాలను ... నేను సంసారస్త్రీని కాను"

నేనేమీ అనలేకపోయాను. గుండె మాత్రం దడదడ కొట్టుకుంది. గాయానికి కట్టువిప్పినట్లుంది.

"వ్యభిచారం నా వృత్తి...నా తేరులో

ఎక్కిన గీట్లు బాటుగా వుంటుందని మా తలూకు మనిషి వ్రాసే. వెళ్తున్నాను."

వసెగళ్ళవాన కురిసినట్లుంది. అవతల నుంచి వస్తున్న రైలు కిరాతాహారంతిన్న ఘటోత్కచుడిలా గాండ్రుపెట్టుతోంది. పట్టాల్లో ప్రతిధ్వనిస్తోంది ఆ మూలుగు. నిండా ఇరవయ్యేళ్ళైనా కూడా వచ్చినట్టు లేదు. ఏదో స్వైరలక్షణం నాకు మొదట్లో నే కన్పించిందినుమా. సంపెంగ పువ్వు వంక ఘుప్పుమనగా నా ముఖంకేసి. నా కళ్ళలోకి చూసింది.

గొంతు పెగుల్చుకొని ఆరంభించింది.

"నా కేసి మీరలా పెట్టెలో తదేకంగా చూస్తూ కూర్చున్నారు దనికి?" అని అడిగింది.

అవతల రైలు పక్కనున్న పట్టాలమీదికి వస్తోంది.

"నక్షత్రాలవైపు తెరచుకున్న కిటికీలాగ వున్నావు నిన్ను చూస్తుంటే... మిమ్మల్ని చూస్తుంటే అంతనీ చూసినట్టు వుంది...నిన్ను చూశాక నీకు చావు అనేది లేదని తెలుసుకున్నాను' అని అన్నాను.

"నిజంగానా?" అన్నది విస్తుపోయి.

"నీకూ తెలుసు అ...నా చేత చెప్పించాలని..."

'నన్ను నువ్వు అని అంటారు, వారెవరు తెలియబట్టా?"

'నిజం చెప్పాలంటే, అందుకనల్ల కాదు" ఆమె భుజంతట్టాను. జనం ముందు లాగాను.

"ఎందుకు?" అని అంది నా చనువుకు జంకి దరించి. కాదు. పురికించి

"నువ్వు నాకంత ఆత్మీయంగా కొంచెం చావు ఎప్పుడో తప్పిపోయి మళ్ళీ కలిసినట్లు!"

"కాస్సేపులోనే" అని అంది. ఆమెను నా ఆత్మీయత ఆశ్చర్యంగా వుంది. ఆమె అక్షరబింబువులో సప్తసాగరం జీవితరంగ ఘోష విన్నాను.

"ఆ! ఒక్క క్షణంలోనే...అనంతం అనేది అంతే!" అన్నాను. హిమాలయ శిఖరాగ్రం పై కూర్చుని.

'అయితే ఇంతకుముందు 'నువ్వని' నన్ను ఎందుకనలేదు?"

'అదును రాలేదు" ఆ సమయాన ఆమెను చేతుల్లోకి తీసుకోవాలనుకున్నాను పోర్టర్ మళ్ళీ తచ్చాడుతున్నాడు. అవతల రైలు ఆగకుండానే వెళ్ళిపోయింది పోర్టర్ మా ఇంజన్ వైపు వస్తున్నాడు.

ఆమె మళ్ళీ ఆరంభించింది.

"మరి ఇప్పుడు నేనంటే అసహ్యం వేయడంలేదూ?"

నేనేం అనలేదు. ఏమిటి అనేది?

"మాట్లాడరేం?"

"..............."

"నా ప్రశ్నకు జవాబివ్వరేం?"

# ఉత్సవరాత్రి

అయినా నేను పెదవి కదల్చలేదు అన్ని ప్రశ్నలకు సమాధానా లుంటయా? ఈ యువతి వ్యభిచారిణి. ఇదివరలో నాకు తెలియదు. ఇప్పుడు తెలిసింది. అయితే అందువల్ల నాకసహ్యం వేస్తోందా? వేయలేదా? ఏమైనా నేను మేజిస్ట్రేటును కాను.

"మాటాడరేం?" అంది మళ్ళీ.

"ఏంలేదు..."

"అసహ్యం వేస్తున్నా కదూ?"

"అదేం లేదు..." అన్నానువట్టి నట్టుగా. కళ్ళలోంచి ఆమె జాలు పెకిలేశాను. నా చేతులు కంపించడం గమనించింది. అనాయాసితంగా ఇంత ప్రేమభిక్ష పెట్టిన ఈ యువతిని ఏమని శిక్షించను! దేనికి?

"నిజంగానా...నిజం" అని ఆమె కనురెప్పలు వాల్చలేదు. ఆమె కళ్ళలో దీపాలు వెలిగినయ్. అప్పుడన్నట్లు తలపూపాను. ఆమె కళ్ళు చెమ్మగిలినయ్ గొంతు మూగవోయింది. మా రైలు ఇంజన్ కూసింది. గార్డు ఈల వేస్తున్నాడు.

గబాగబా పెట్టె దగ్గరకు వెళ్ళాం పెట్టిలోకి రాలేదు ఆమె.

"నా మాట నమ్ము కిందపడేసియుండి?" అది ప్లాట్ ఫారంమీద నే నుంచుంది.

నిర్ఘాంతపోయాను. మళ్ళీ ఇంజన్ కూసింది. గార్డు ఈల వేశాడు.

"నేను నవసక్క మావూరు వెళిపోతాను...ఇటు వచ్చే రైలులో తిరిగివెళ్తాను." అని అంది.

"అదేమిటి?" అన్నాను ఏమీ ఆలోచించకుండా. అలా వెళ్ళటం తప్పు అయినట్టు.

ఆమె తలవంచుకొని, కిటికీలోంచి బెడ్డింగు తీసుకుంటోంది. రైలు చక్రాలు

> పిల్లవాని తండ్రి: తన భార్యతో "దొంగ వెధవ! నా జేబులోని డబ్బులు కాజేశాడు.
>
> తల్లి: "వాడే కాజేశాడని మీ కెలా తెలుసు? నేను తీసుకోవచ్చుగా?"
>
> తండ్రి: 'నాకు తెలుసు నీవు తియలేదని. నా జేబులో ఇంకా కొంత మిగిలివుంది."
>
> —బాబు విలివాకం

క్రూరమైన చప్పుడు చేస్తున్నయ్. గబగబ పొగను వదిలేశాను. కదిలిపోతుంది రైలు. నాకు ఆమె దూరమైపోతోంది. కళ్ళో మళ్ళీ దూరానికి ఆమెను లాక్కుపోతున్నారు. ఒక్కసారిగా నేనుంటే ఏదో మహాప్రవాహం ఆమెను తనవరదలో లాక్కుపోతున్నట్టు. తలుపు సందులోనుంచి ఆమె కేసి చూస్తూ నిలబడిపోయాను. వెన్నెల జాములో ఈ ప్రయాణీకురాలు తన గతినీ కొస్తా మార్చుకుంటోంది. ఇంకా స్వేచ్ఛకి భువనకాంతిని తన ఉపాస్యతంతో నిండిపోతుంది. నీ విషం చిరిబింగి వుకూడా అదృశ్యమైపోతుంది. జగత్తు అంతటా కోట కిరణాలు పడి, అనుభవ సంపుటిలంలోంచి మొగలు తొడగి కొత్త కోటిపద్మాలు రేకులు విచ్చుకుంటాయ్. బురదలో పుట్టి, బూడిద పులుముకున్నా నిగరపు వెలుగుతో అభిషేకం చేసుకుంటాయ్

వేగంగా వెళ్ళిపోతోంది రైలు. రైలు చక్రాలు ఆ పతిత మీదనుంచే దొర్లుకు పోతున్నట్టు వుంది. నాగుండె కలుక్కుమంది. గొలుసులాగి, నేను కూడా దిగిపోతే? మళ్ళీ ఒకసారి ఆమె ముఖాన్ని కళ్ళారా చూస్తే? ఈ సారి ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని ఆ కళ్ళలోంచి అనంతంలోకి తొంగి చూస్తే? ఆమె కాదు, నేనే రెండై ఒక అంశం ఆమెతో ఏకమైపోయి, నాకు దూరమైపోతున్నట్టు వుంది. నాకు నేనే దూరమవుతున్నాను!

"అదేమిటండీ...ఆ అమ్మాయి ఏమండీ?" అని అడిగాడు జరిమానాపడిన ప్రయాణీకుడు.

నేనేమీ చెప్పలేదు.

యువక ప్రయాణీకుడన్నాడు "వాళ్ళెవరు కదండీ ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.."

ఇంకొకడు అందుకున్నాడు

"మీ రిద్దరూ కలిసే దిగివెళ్ళాలగదా!"

నాతో నే నే మాటాడేస్థితిలో లేను. తలుపు దగ్గరగా వేసి కిటికీలోంచి ఆకాశం కేసి చూస్తూ కూర్చున్నాను. గుసగుసలాడుతోంది ఉషస్సు గగనంతో.

మళ్ళీ ఇతడో ఆరంభించాడు.

"అనేక కిలాడీ లండీ...ఈ పెట్టె గీట్లు బాటుగా లేదని ఇంకో పెట్టెలో ఎక్కి వుంటుందండీ!"

"ఏలిటి రివాళ్ళ పెట్టె ఎక్కి వుంటుందండీ" అని ఇంతమంది చూసినప్పుడే మాట్లాడుతున్నాడు యువకుడు.

జరిమానా ప్రయాణీకుడు వ్యాఖ్యానిస్తున్నాడు.

"పాపం...ఈ పెదమనిషి ఎంత పేచీ చేసినా ఏం లాభం? ఇంకో పెట్టెలోంచి ఏ యువకుడో కన్ను కొడ్తువుంటాడు."

తెల్లవారుతుండగా కొన్నలన్ని చింత

చెట్లమీదనుంచి కూస్తున్నట్టు వుంది.

మాంఛి వేగంతో వెళ్తోంది రైలు. ఆ పతిత సమక్షంనుంచి వస్తోంతి త్వరగా ఉద్ధరిస్తే అంత మంచిదనిగావును. మా పెట్టెలో నా సమాధానంతో నిమిత్తంలేకుండా నే పంచాయతీ జరుగుతోంది

కిటికీలోంచి తూర్పువాకిట తెరచుకోటం చూస్తున్నాను. నా కళ్లలో ఆమె అశ్రువులు నిండుతున్నయ్. నేనేమీ అనలేకనే ఆమెను! అడిగినప్పుడుకూడా అసహ్యతను ప్రకటించనేలేదే! అసలామె వెళ్లుతున్న ప్రయాణం గురించి నేనేమీ ప్రస్తావన చేయలేదే! ఆమె ఎటువంటిది అయినా కూడా, ఆమెనిప్పుడు నా కళ్లలో పడటమే నా పుణ్యం అనుకుంటున్నా...కాని ఆమె తన ప్రయాణం విరమించుకొన్నది. అంతే కాదు. నాతో కలిసిరావటంకూడా మానేసింది. మళ్లీ తనదారిన తాను వెళ్తోంది. మసక వెలుతురులో చెట్లు చేమ కనుపిస్తున్నయ్. కొండల వరుసలుకూడా నిద్రలోంచి లేస్తున్నట్టు ఉన్నయ్. ఆకసుమలమన్యా ఆ పతితయే వడుస్తున్నట్టు...ఆమె కందకుండా శిఖరాలు ఆకాశంలోకి ఎగుస్తున్నట్టు. రైలు చక్రాలు ఆమె మాటలనే నాకోసం తమ వరసల్లో పాడుతున్నాయ్. ఉన్నట్టుండి నా చేతులకు ఎవరివో చేతులు తగిలినట్లు...గాజులు గలగల లాడినట్లు....

"ఇక్కడ కూర్చోవచ్చునా?" అంది హిందీలో...ఎవ్వరో కాదు...ఆ బెంగాలీ యువతి కళ్లు నలుపుకుంటూ...అవతల బెంచిమీంచి వాళ్ల అన్నగారు అంటున్నాడు. "కాస్సేపు మా చెల్లెలు అక్కడ కూర్చుంటుందిట."

ఎదురుగా, కొంచెం పక్కగానున్న ట్రంకు పెట్టెమీద ఆ యువతి కూర్చొంది. గలగల లాడినయ్ ఆమె చేతిగాజులు. అవి నా గుండెలో మోగినట్టువుంది.

"రాత్రినుంచి ఈ కిటికీని మీరు ఎందుకు వదలకుండా వున్నారో నాకిప్పుడు తెలిసింది!" అని అన్నది.

"ఏమిటది?" అని అన్నాను.

'అంబరవీధిలో విహరిస్తున్నారు!" అని అన్నది.

ఇద్దరమూ నవ్వుకున్నాము. నా నవ్వు మధ్యలోనే తెగిపోయింది.

"ఆ చలాకీ అమ్మాయి ఏదీ?" అని అడిగింది ఇంగ్లీషులో. అన్నగారు కేవలం రాజభాషావాది అప్పట్లో అంతకన్న నాకు కావలసిందిలేదు.

"నా కెదురుగానే కూర్చొనివుంటె..." అన్నాను తడుముకోకుండా.

ఆ పాలబుగ్గలు ఒక్కసారి మందారాలైనయ్.

"నేను తెలుగుఅమ్మాయినిగురించి అడుగుతున్నాను" అని అంది.

ఏదో స్టేషన్‌వచ్చింది. తలుపు సందులోంచి రెండు మొండికాళ్లు ముందుకు కుదుచుకొవచ్చినయ్. వాడే. యుద్ధంలో బిరుదుల్ని పొంది. శాంతికాలంలో బిచ్చగాడైనవాడు...నాకేసిచూసి, తటిత్తున గుర్తుపట్టి, "బాబూ! 'దండం" అని అన్నాడు. వాడి మొండికాళ్లను చూసేటప్పటికి, నాకు కళ్లు రెండూ పోయినట్టువుంది. ఏమీ కనబడ్డేను.

"అమ్మగారు ఏరండీ ... మా తల్లి... ఏడిగా నే అణాసెబ్బులు పడేశారు" అని, బెంగాలీయువతికేసి చూసి, చూపులు దింపుకున్నాడు. చెట్టుకింద చీకట్లో నుంచున్న అమ్మాయి ఈ వెలుగులో కూర్చున్న అమ్మాయి కాదు.

గాలికి వంగయువతి జుట్టంతా రేగుతోంది. అయినా గాలికివదిలేసింది జుట్టును. వాళ్లు దక్షిణాదివాళ్ళలా జుట్టు విషయం దగ్గరనుంచీ నియమ నిబంధనాలను పాటించరు గావును. ఆ వాడుగాటె వత్తుజుట్టులో గూడుకట్టుకొనివుంటె!

ఊరుకోడువాడు. అడుగుతున్నాడు.

"అమ్మగారు ఏరండీ . దణాలు ఆతల్లికి.."

ఈ కుంటివాడికి ఏమైనా ఇవ్వమని అన్నగారిని పురమాయించింది చెల్లెలు. వాడు అటువైపు వెళ్ళాడు. మళ్లీ ఆయువతి అడిగింది ఆ చలాకీపిల్ల గురించి నాకేం తెలియదు అన్నాను. తెల్లవారూ క్షణం నిశ్శబ్దంగా లేకుండా వున్న వాడివి తెలియదంటె ఎలాఅని అన్నది. ఈ రైలులో ప్రయాణం చేయనని దిగిపోయినట్టు సూచించాను. అదే బయలుదేరి, మళ్ళీ మధ్యలో ఆగిపోవటమేమిటి" అని అన్నది. నేనేమీ అనలేదు.

"ఒక్కత్తే ప్రయాణంచేస్తోందే! ధైర్యం వున్నమనిషి" అని అంది.

"తోడులేకుండా మీరు ప్రయాణం చేయలేరా?" అన్నాను.

"అసలలాంటి అవసరమేరాలేదు...కాని ఆ అమ్మాయి ఎలా ఒంటరిగా ప్రయాణం చేస్తోందో! ఏంభయం లేకుండా!" అని అంది.

"ఆ అమ్మాయికి ప్రయాణంలో ఎప్పుడూ ఎవరైనా తోడుఅవుతారేమో!" అన్నాను.

"రైలెక్కినప్పటినుంచి పాపం మీతోడు లభించనేలభించె...కాని ఇంతలో ఎందుకు విడిపోయారు?" అని అన్నది.

అవతలనుంచి అన్నగారు చెల్లెల్ని వచ్చేయమంటున్నాడు. వాడికి పళ్ళపొడి కావాలిట...

పెద్దవంతెన మీదుగా వెళ్తోందిరైలు... కిందనుంచి ఏదోమహానది ప్రవహిస్తోంది... రెండుమూడు ఓడలు తెరచాపల నెత్తుకుంటున్నయ్...ఆ ఓడమీద తెరచాపగా తానే, ఆ పతిత లేచి నిలచివున్నట్టుంది... చటుక్కున తూర్పు ఆకాశంలోని సూర్యబింబంలోంచి నాకేసి చూస్తోంది! ఆకాశానికే ఎత్తిన గవాక్షంలావుంది. ఎవరిదో బొటనవేలు నా బొటనవేలుకు తగిలింది. ఉలిక్కిపడి చూశాను. వంగవనిత కూడా ఉలిక్కిపడ్డది. ఒకపుస్తకం చదవాలను కొంటె, తీరాకళ్ళముందు ఉన్నది మరొక పుస్తకమైనట్టు వుంది నాకు.

"చెప్పరుకాదూ...నా చెల్లెలు ఎందుకు దిగిపోయిందో!" అంది. చెల్లెలు ఎలాంటిదో పాపం ఆమెకు ఏం తెలుసు? అవతల అన్నగారు చెల్లెల్ని వచ్చేయమంటున్నాడు.

నా కాళ్ళముందు సూర్యకిరణాలుపడి, రైలుకుమ్మంలో ఏదో...ఏదో...మెరిసినట్టయింది...అద్దంమీద రాలినఅశ్రుబిందువుల్లాగా...ఏదో మెరిసింది... రెండు...మూడు ...పగిలిన...వంగుల గాజుల...ముక్కలు ...పడివున్నయ్. కాళ్ళముందు ఏడు ఇంద్రధనుస్సులు మెరిసినట్టు... నేలమీద ...దుమ్ములోపడి...లక్ష నక్షత్రాలు... మెరుస్తున్నట్టు...

అన్నగారి ఆజ్ఞననుసరించి లేచిన వంగయువతి చేతిగాజులు గలగల మన్నయ్...

సేషన్ ఏదో వచ్చినట్టుంది...టికెట్టు కలెక్టరువచ్చి కిటికీలోంచి అటు ఇటు చూశాడు. నన్ను గుర్తుపట్టి, చిఱునవ్వు నవ్వుతూ అన్నాడు.

'రాత్రి మీవాళ్ళ దగ్గరనుంచి డబ్బు తీసుకోటంలో పొరబాటు జరిగిందండీ... ఎక్సెస్ తీసుకున్నాను...పన్నెండణాలు.."

నేనేమీ అనలేదు...

"ఎక్కడండీ వారు...ఏరండీ...మీరు తీసుకుంటారా...మీరున్నారుగా...తీసుకోండి..." అన్నాడు.

నేను తీసుకోలేదు. విస్తుపోయి అతి వడిగాడు...

"మరి ఆవిడ ఏరండి?"

"నాకు తెలియదండి" అన్నాను.

"అదేమిటండి..."

"అవునండీ...నాకు తెలియదు."

పెట్టెలోంచి దిగుతున్న అతనికాలిబూట్లు పగిలిన గాజుముక్కలపై పడ్డయ్. కదిలినయ్ రైలు చక్రాలు...ఘోష పెట్టుతున్నట్టు కూసింది ఇంజన్...ఎవరెక్కడదిగినా దాని ప్రయాణంమట్టుకు ఆగదు. ★

ఇంటి యజమాని: కాపురస్తునితో మీరు "ఆరు నెలల బాడుగ చెల్లించ లేదండి. ఇల్లు ఖాళీ చెయ్యాండి.

కాపురస్తుడు: "ఏమిటీ! బాడుగ చెల్లించకుండానా! వీలులేదు."